ఆంధ్రభూమి వివిధ వార్షికోత్సవ సంచిక

ఆదివారం 25-8-1963

సీరియల్ నవల:

చిగురించిన పిలుపులు

(రెండవ వారంతరువాయి)

7

ఆ రోజు మధుకు రాత్రి డ్యూటీ. రాత్రి ఒంటిగంటన్నర వరకూ డ్యూటీలో ఉండవలసి ఉంటుంది. తల్లి ఉన్నప్పుడు సాయంత్రం ఇంట్లోనే భోజనం చేసి బయలుదేరేవాడు. పది గంటలప్పుడు టిఫిన్ చేసేవాడు. డ్యూటీ నుంచి యింటికి రాగానే తల్లి స్టౌమీద పాలు వెచ్చచేసి యిస్తే త్రాగి పడుకొనేవాడు. ఆమె, సరోజ. లలితకు జబ్బుగా ఉందని ఊరు వెళ్ళారు. కాలేజీకి వరుసగా పాట్లు రోజులు సెలవులు కలిసి రావడంవల్ల గోపీ ఎవరో స్నేహితులతో అజంతా వెళ్ళాడు. మధు వంట చేసుకోడానికి బద్ధకించి హోటల్లోనే తింటున్నాడు. ఆరు గంటలకు హోటల్లో భోజనం తయారుకాదు. డ్యూటీ సమయంలో హోటలుకు వెళ్ళి భోజనం చేసే అవకాశం ఉండదు. అందుకని సాయంత్రం డ్యూటీకి వెళ్ళేముందే హోటల్లో టిఫిన్ చేశాడు. అంతగా ఆకలివేస్తే మళ్ళీ ఓసారి టిఫిన్ చేసి ఇంటికి వెళ్ళేప్పుడు ఏ వల్లో కొనుక్కుని వెడితే సరి అనుకున్నాడు. ఆ రోజు సెవన్త్ రూటు—అందులో డబుల్ డెక్కర్ మీద డ్యూటీ అవడంవల్ల ప్రయాణానికి ఎంతో హాయి అనుకున్నాడు. ఈ డబుల్ డెక్కర్లలో స్టాండింగ్ పాసింజర్లు లెడద వుండదు. అందులో అప్పర్ డెక్ మీద డ్యూటీ అంటే సాధారణంగా కండక్టర్లు ఎంతో 'రిలీఫ్' ఫీలవుతారు.

మధు బస్సు అఫ్జల్ గంజ్- నుంచి బయలుదేరింది. కోఠి, ఆబిడ్స్, నిజాం కాలేజీ, టాంక్ బండ్ మీదుగా రాణీగంజ్, ప్యారడైజ్ టాకీస్, పాట్నీకం పెనీలను దాటేసుకొని సికింద్రాబాద్ స్టేషన్ చేరింది.

"హలో మిస్టర్ మధూ!" అంటూ ఇన్‌స్పెక్టర్ స్వామినాథ్ బస్సు ఆగంగానే వచ్చి చిరునవ్వుతో పలకరించాడు. సమాధానమేమీ చెప్పకుండానే మధు ఎస్. ఆర్. స్వామినాథ్‌కు అందించాడు నంబర్లు. టాలీచేసుకోడానికి అతను పంచింగ్ మిషనుచూసి నంబర్లు రీడింగ్ చేయబోయేలోపే "అదేం అక్కర లేదు మధూ—నీమీద నమ్మకం లేకపోతేగా" అంటూ స్వామినాథ్ ఎస్. ఆర్. మీద 'థోథిమార్కు' వేశాడు.

"నీమేలు మరచి పోలేను మధూ!" అన్నాడు స్వామినాథ్.

"నేను మీకేం ఉపకారం చేశానని.... మానవ స్వభావం ఏమిటోగాని మిస్టర్ స్వామినాథ్, కొందరు ఉపకారం చేయడానికి బదులు అపకారం తలపెడతారు" అన్నాడు మధు.

అదేలా ముఖంపెట్టి 'నిజమే' అన్నాడు స్వామినాథ్.

"కొందరు పరోముఖ వినకుండాలుంటారు. వాళ్ళతో వేగడం కష్టం. సేవపూనిన కత్తి మనస్తత్వం వాళ్ళది. ఉపకారం చేసినవారికే కీడుతలపెడ్తారు." గంభీరంగా అంటున్న మధు మాటలు స్వామినాథ్ గుండెలపై నమ్మెట దెబ్బ లవుతున్నాయి. అంతలో స్వామినాథ్ ఆశ్చర్యంధువులా మరో బస వచ్చేప్పటికి అటువైపు అంగలూ — పంగలూ వేస్తూ వెళ్ళిపోయాడు. అప్పటికి మధు బస్సులో కొంతమంది పాసింజర్లు ఎక్కడం, సైం అవడంవల్ల మధు బెల్ కొట్టాడు.

బస్ పాట్నీ కంపెనీ దగ్గర ఆగేప్పటికి దిగేవాళ్ళను తప్పించుకొని ఒక సూట్ వాలా, ఆతని వెనక పద్మ ఎక్కారు. మధును ఎంప్రెస్సులో చూసేప్పటికి పద్మ పెదవులపై చిరునవ్వు నిర్మించింది. చాలా రోజుల తర్వాత కలుసుకున్నాం అన్నట్లు ఆమె కళ్ళు మెరిశాయి. నమ్మదిగా 'గుడ్ మార్నింగ్' అంటూ సాధారణంగా ఆపదాల్లో కూర్చునే చోటుకు వెళ్ళింది. అంతకు ముందు ఎక్కిన సూటువాలా, ఒకసీటులో కూర్చుంటూ వెనక్కు తిరిగి పద్మ వంక చూశాడు వచ్చి ప్రక్కన కూర్చోమన్నట్లు. నవ్వు అదేమీ గుర్తించనట్లుగా అడవాళ్ళ సీటులో కూర్చోవడం మధు గమనించకపోలేదు సూటువాలా కూర్చున్న సీటుకు ముందు సీటులో కూర్చున్న వ్యక్తి పలకరించ తరువాత మళ్ళీ బయలుదేరాలి. డ్రైవర్ స్టీరింగ్ దగ్గరినుంచి దిగి దగ్గరలో ఉన్న ఇరానీ హోటలుకు పోబోతూ "అతే క్యా భాయ్!" అన్నాడు "అప్ జాయియే—మై ఫిర్ జావుంగా!" అన్నాడు మధు అప్పర్ డెక్ కండక్టరూ డ్రైవరు, వెళ్ళిపోయారు. మధు టికెట్ నంబర్లను ఒకపారి 'టాలీ' చేసుకొని, క్యాష్‌బ్యాగ్‌లోని నోట్లను వేటికి వాటిని చేరుచేసి లెక్కపెట్టి మడతపెట్టాడు. చిల్లరకూడా లెక్కపెట్టుకొని, పావులా బిళ్ళల్ని, అర్ధ రూపాయి బిళ్ళల్ని మరో అరలో పడేశాడు. తర్వాత అతను బస్సులోంచి దిగబోతుంటే ఒక సీటు కింద గోధుమ రంగులో అరచేతి ఉరవన ఉన్న పర్సు కనిపించేప్పటికి చరచరా వెళ్ళి తీసి తెరచి చూశాడు. కళ్ళు, 'తిగేలు మన్నాయి. అస్సి కరెన్సీ నోట్లే. చిల్లర ఏ కొద్దిగానో ఉంది. ఆ పర్సుమీద "ఆర్. సి. ఎస్. రావ్, హైదరాబాదు"అని ఉంది "ఎవరీ నష్టజాతకుడు? హైదరాబాదు మహానగరంలో ఈ వ్యక్తి ఎక్కడ ఉంటాడనీ" అనుకుంటూ మధు కరెన్సీ నోట్లు లెక్కపెట్టాడు. 785 రూపాయలు! చిల్లర 65 సయాపై సలుంది.

"ఇంత డబ్బుగల పర్సును ఎంత అజాగ్రత్త కాకపోతే పారేసుకుంటాడు." అని ఆలోచిస్తుంటే తాను టికెట్ కోసం అడిగినప్పుడు ఎవరో పర్సు తీసి యిచ్చినట్టు స్ఫురణకు వచ్చింది. "పదవుతా ఆ వ్యక్తే టికెట్ తీసుకున్నాక, పరధ్యానంలో ఏ కోటుజేబులోనో పెట్టుకుంటున్నానుకొని క్రిందకు జారవిడిచి ఉంటాడు" అనుకున్నాడు. ఎవరైనా అతని డ్యూటీ అయిపోయేలోపల వచ్చి ఋజువులు చెప్పి అడిగితే సరి—లేకపోతే డిపోలో క్యాష్ హేండోవర్ చేసేప్పుడు ఇది కూడా అప్పజెప్తే ఆతని బాధ్యత తీరిపోతుంది.

ఇరానీ హోటలుకు వెళ్ళిన డ్రైవర్ అప్పర్ డెక్ కండక్టర్ తిరిగి వచ్చారు. "క్యా భాయీసాబ్ సైం నహీ హై" అన్నాడు.

"అభీ వేక్ మినిట్ బాకీ హైహీ" అన్నాడు మధు. డ్రైవర్ స్టీరింగ్ దగ్గరకు వెళ్ళి కూర్చున్నాడు. మధు సిగరెట్ ముట్టించి తోటి కండక్టరుతో పుట్‌పాత్‌మీద నిలబడ్డాడు మాట్లాడుతూ. చాలా కొద్ది మంది బస్సులో ఎక్కారు. మధు సిగరెట్ పారేసి బస్సులోకి ఎక్కాడు — "గాడుగెద్దులా ఈ బస్సూ—నేనూను" అనుకున్నాడు. బెల్ నొక్కుతూండగా పద్మ చూపులు జ్ఞాపకం అతనిని చుట్టేసింది.

పన్నెండు గంటలనుంచి వర్షం ప్రారంభమైంది — సన్నసన్నగా. మధ్య మధ్య ఉద్ధృతమౌతూ, తగ్గుతూ వాన కురుస్తూనే ఉంది. "ఏమిటీ అకాలవర్షం" అని విసుక్కున్నాడు మధు. సరిగ్గా 1—15 నిమిషాలకు బస్సు వచ్చి డిపోలో ఆగింది. మధు క్యాష్ అప్పజెప్తుండగా బస్సులో దొరికిన పర్సు జ్ఞాపకంవచ్చి "బస్సులో ఎవరో పాపం ఈ పర్సు పోగొట్టుకున్నాడు సార్!.... సొమ్ముగలవారు వస్తే ఇచ్చివేయాలి." అని మధు మళ్ళీ డబ్బు లెక్కపెట్టి అడికూడా అప్పజెప్పాడు. ఆ క్కడి ఉద్యోగి మధువంక ఆశ్చర్యంగా చూశాడు." దీనికి నాకు రసీదు ఇప్పించండి." అన్నాడు మధు. ఇంతలో ఇద్దరు వ్యక్తులు అక్కడకు వచ్చారు.

"బస్సులో నా పర్సు పోగొట్టుకున్నానండీ....కండక్టరికేమైనా దొరికిందేమో!" ఆ ఇద్దరు వ్యక్తులలో ఒకడు కంగారు పడుతూ అన్నాడు.

మధు, క్యాషు తీసుకున్న గుమాస్తా ఆ వ్యక్తి పర్సు గురించిన వివరాలు అందులో ఎంత మొత్తముందీ అన్నీ అడిగి తెలుసుకున్నారు.

"అంత అజాగ్రత్త అయితే ఎలా నండీ!....ఆ పర్సు నాకంట పడింది కాబట్టి తీసి జాగ్రత్త చేశాను. అదే ఏ ప్రయాణీకుడి దృష్టిలోనో పడివుంటే మీ సొమ్ము మీకు దక్కేదా?" అన్నాడు మధు.

"ఏదో పరధ్యానంలో పడిపోయిందండీ!....థాంక్సు...నిజంగా మీవంటి కండక్టర్లు ఉండటం వల్ల ఆర్. టి. సి. కి మంచిపేరు వస్తున్నది. ....మీరీ బహుమానం తీసుకోండి." అంటూ ఆ పర్సుగల యజమాని వందరూపాయల నోటు తీసి మధుకు ఇవ్వబోయాడు.

"థాంక్సు....మీకు మా ఆర్. టి. సి. మీద, మా కండక్టర్లమీద మంచి అభిప్రాయం, అభిమానం ఉంటే అదేచాలు. ....ఈ బహుమతి అక్కరలేదు." అన్నాడు మధు.

"సంతోషంగా వారిస్తున్నారు-తీసుకోండి కండక్టర్‌గారూ!" అన్నాడు పక్కనున్న వ్యక్తి.

"ఇందులో నేను చేసిన ఘనకార్యం ఏమున్నదండి! .... నా డ్యూటీ నేను పాటించాను. దీనికోసం బహుమతి ఏమిటి?"

"మీరు ఘనకార్యం చేశారని కాదు ....మీ నిజాయితీ నన్ను పంతం పెట్టింది. ఈ పర్సు ఏ ప్రయాణీకుడికో దొరికితే నాదేతికి వచ్చేదా?....అదీగాక అది మీరే చూసినా, జేబులో పెట్టుకొని ఏమో నాకు తెలియదు, ఎక్కడ పారేసుకున్నారో, ఎవరు జేబు కొట్టేశారో అంటే నేను చేయగలిగింది మాత్రం ఏ ముండ!"అన్నాడు యజమాని నోటు మధు చేతిలో బలవంతంగా పెడుతూ.

"ఫర్వాలేదు తీసుకోండి" అన్నాడు, డిపో గుమాస్తా.

"రూల్సు పర్మిట్ చేస్తాయోలేవో.... మీరిచ్చే బహుమానం ఆర్. టి. సి. కే యిస్తే బాగుంటుందండి!" అన్నాడు మధు.

"మరేం భయంలేదు తీసుకోండి.... పనైతే నా పనైతే నేనుతేలుస్తా....ఇదుగో నా విజిటింగ్ కార్డు. ఏ అవాంతరమైనా వస్తే నాకు తెలియచేయండి" అంటూ ఆయన నోటు మధు జేబులో పెట్టి మరోసారి కృతజ్ఞతలు చెప్పి వెళ్ళిపోయాడు.

ఇదంతా చూస్తున్న డిపోలో ఉన్న సిబ్బందీ, డ్యూటీ అయిపోయినా వచ్చిన వల్ల ఆగిపోయిన డ్రైవర్లూ, కండక్టర్లూ మధును అభినందించారు, ఈ సందర్భంలో మధుభాయ్ జాగింగులాలని నాళ్ళ అభినందనల ఆంతర్యం. అప్పుడే డిపో గుమాస్తా మధును ప్రక్కకుపిలిచి పారితోషికరూపాయలు అప్పకూడా అడిగాడు. ఆ అప్పు తిరిగి ఇవ్వాల్సిన అప్పుకాదని గుమాస్తా అభిప్రాయం.

బయటవర్షం ఉధృతంగా పడుతూనే ఉన్నది. సైట్ హోల్డువాళ్లు కొందరు ఒక మూలచేరి టీతాగే హారంభించారు

(మిగతా 4వ పేజీలో)

రచన: సింగరాజు లింగమూర్తి

అధికారులు

"నరహరి"

అధికారుల చూస్తుంటే అనుమానం వేస్తుంది
వీరికందరికి "చెంఘిజ్" మూల పురుషుడేమోనని
దక్షిణాఫ్రికా తెలలు వీరికి పెద్దన్నలు,
చేతిక్రింది ప్రతివాడూ వీరికి నీగ్రోబానిస.

రోజూ మసిలోన బ్రతికి కస్తూరని భ్రమిస్తారు
కోకిల బ్రతుకని భ్రమపడి కాకిగోల చేస్తారు
మనసులోన నల్లదనం. కన్నులలో ఎఱ్ఱదనం
గమ్మత్తుగ బ్రతుకుతారు ఉమ్మెత్తగ చెత్తమీద

వారు 'వెరిగుడ్" అంటే మాకు వరాలొలుకుతాయి
వారు "బ్యాడ్ బ్యాడం"టే మాకదే జీవిత శాపం.
వారి చిరునవ్వులు మాకీశ్వర దర్శనాలు
వారి భృకుటుల మెలికలు మా నరకానికి దోవలు.

ఈ అత్తలు గూడ కొత్తకోడళ్ళై ఉండినారు,
ఈ గుండెలు గూడ నాడు బండల నెదిరించినాయి.
జీవితపుటలని త్రిప్పే అలవాటు మానినారు
అలా చేయమని చెప్పే అధికారం ఎవరికుంది

అధికారుల చూస్తుంటే అనుమానం వేస్తుంది
వీరికందరికి "చెంఘిజ్" మూల పురుషుడేమోనని.

విద్యావేత్తలకు సైనిక శిక్షణ

విద్యావేత్తలకు సైనికులకు హస్తిమశకాంతర వ్యత్యాసంవుంది. విద్యావేత్తను సైనికునిగా మార్చటం ఎంతో శ్రమతో కూడిన పని. అయితే, చూడటానికి అసాధ్యమైందిగా గోచరించే ఈ పని శాంప్లీ లో సాధించబడుతున్నది. నాగపూర్‌కు 12 మైళ్ళ దూరంలో శాంప్లీ వుంది.

జాతీయ సైనిక విద్యార్థి దళ (ఎన్. సి. సి.) ఆఫీసర్ల శిక్షణ పాఠశాల శాంప్లీ లోవుంది. దేశంలో వివిధ ప్రాంతాలనుంచి వచ్చే విద్యావేత్తలకు యిక్కడ ఎన్, సి, సి. ఆఫీసర్లుగా శిక్షణ యిస్తారు. 1957లో యేర్పాటు చేయబడిన ఈ సంస్థ దినదినాభివృద్ధి చెందుతూ వచ్చింది.

పురందర్ లోని ఎన్.సి.సి. పరిషత్తులోని విద్యావేత్తలు, ఉపాధ్యాయులు ఫ్రీ-కమిషన్ శిక్షణపొందుతారు, అంతవరకు 200 మందికి పైగా పురంధర్ లో శిక్షణ యివ్వబడింది. దీనికితోడు ఈ సెలంగిలో 8 వందల శిక్షణాలు యేర్పాటు చేయబడినాయి. వీటిలో 1 400 మందికి మంచి ఉపాధ్యాయులకు ఫ్రీ-కమిషన్ శిక్షణ యివ్వబడుతుంది.

విద్యాబోధన వృత్తిలోవున్న పురుషులు (ఆ మాటకు వస్తే స్త్రీలుగూడా) ఎక్కువ మంది ఎన్ సి సి ఆఫీసర్లుగా శిక్షణ పొంద యిష్టపడుతున్నారు. 1957 లో ఈ సంస్థ స్థాపించబడి నప్పటి మంచి 4,500 మందికి మించి విద్యావేత్తలు, లెక్చరర్లు ఈ పాఠశాలలో శిక్షణ పూర్తిచేశారు, ఉపాధ్యాయులు 450 మంది గూడా ఫ్రీ-కమిషన్ శిక్షణ పొందారు. దీనికి తోడు ఈ పాఠశాలలో 2,600 మంది ఎన్.సి.సి. ఆఫీసర్లకు పునశ్చరణ తరగతులు యేర్పాటు చేయబడినాయి.

ఆఫీసర్ కేడెట్‌గా పనయ్యాక విద్యావేత్త ఈ పాఠశాలకు వెళ్ళినపుడు ఏమని తలుస్తాడు? అతనికి ప్రత్యేకంగా ఒక నంబరును యిచ్చినప్పుడు అతడు ఆశ్చర్య పోవటం జరుగుతుంది. ఆ పాఠశాలలో వున్నంతకాలం అతన్ని ఆ నంబరుతోనే పిలిచి ఉత్తరవులు యివ్వటం, చేసిన పనికి ప్రశంసించటం, తప్పుచేస్తే నిందించటం జరుగుతుంది.

ఆ విధంగా అతని వ్యక్తిత్వం పోవటం లేదా అనంబరులలో ఐక్యం కావటం అన్నది అతనికి ప్రథమంలో కలిగే ఆశ్చర్యం. అది మొదటిది మాత్రమే అతడు ఆ నంబరు గట్టిగా గుర్తుంచుకోవానికి ముందే యూనిట్ మంగళివద్దకు వెళ్ళి క్రూకట్ చేయించుకోమని అతనికి ఉత్తర్వు చేస్తారు.

ఆ ఆఫీసర్ కేడెట్ తనకు యిష్టమైనట్టు జుట్టును కత్తిరించుకునే రోజులు పోయాయిగదా. ఆఫీసర్ శిక్షణ పాఠశాలలోని పురుషులందరూ ఒకే విధంగా జుట్టును కత్తిరింపించుకోవాలి. జుట్టు 1 1/2 అంగుళాలకు మించి పొడుగు వుండరాదు. ఈ ఆఫీసర్ కేడెట్‌గా శిక్షణ పొందిన విద్యావేత్తలు క్రమంగా యిలా మారిన విద్యావేత్తలు క్రమంగా మార్పు చెందుతారు.

ఉదయం నిద్ర మంచం నుంచి లేవగానే తేనీరు సేవించటం, పక్కలోవుండే పరిధిలో వాకవనం చేయటం, రెండురోజుల కొకసారి గడ్డం చేసుకునే రోజులు ఆఫీసర్ కేడెట్లకు యిక లేవు ఆఫీసర్ శిక్షణ పాఠశాలలో అతడు తెల్లవారుజుండగానే నిద్రలేచి, గడ్డం చేసుకొని, శరీర వ్యాయామానికి పెరేడ్ గ్రౌండ్‌కు వెళ్ళాలి చక్కగా తల దువ్వుకొని దురుగ్గా వుండాలి. మందకొడిగా వుండరాదు. బద్ధకం వనికిరాదు.

మూడు నెలలపాటుంటే ఈకోర్సులో విద్యావేత్తలకు, వారు వీటిలో అభిరుచి పెంపొందించుకుడ్రిల్లు, శరీర వ్యాయామం, ఆయుధ శిక్షణ, సైనిక సంబంధమైన యితర విషయాలలో గట్టిగా శిక్షణ యిస్తారు. ఈ శిక్షణ అంతానికి వారిలో పెద్ద మార్పు చూడగల్గుతాము.

ఆఫీసర్ కేడెటు చురుగ్గాకనిపించటం అతనికి శిక్షణ సంపూర్ణంగా యివ్వబడిన దని చూపిస్తే, విద్యావేత్తలో కొత్తపరిస్థితులకు అనుగుణంగా మారగల శక్తి సామర్థ్యాలను గూడా అది విశదం చేస్తుంది. విద్యారంగంలో వారికి ప్రాముఖ్యాన్ని సమకూర్చేవారి తెలివితేటలు శక్తి సామర్థ్యాలు వారు ఈ శిక్షణను ఘనంగా పూర్తి చేయటానికి గూడా సహాయ పడుతాయి.

విద్యావేత్తలు, సైనికులకు హస్తిమశకాంతం వ్యత్యాసమున్నప్పటికీ శాంప్లీలోని ఆఫీసర్ శిక్షణ పాఠశాలలో ఈ విపరీత లక్షణాలు మిళితమై, ఇద్దరిలోని ఉత్తమ లక్షణాలు కలిసి పండిత—సైనిక సమన్వయం గోచరిస్తుంది.

వాక్చిత్రం:

"ఏకాంత సేవలో ఏదీ నీ రూపు"

నీకు—

నే వ్రాస్తున్నాను.

నా జీవిత ప్రతిబింబానికి వ్రాస్తున్నాను.

నాలోని నన్ను నేనే నంబోధిస్తున్నాను.

పరాయిలో నన్ను నేనే తొంగితొంగి చూసుకుంటున్నాను.

సెలయేటి గలగలల్లో కొండరాళ్ళ మీదనుండి క్రిందికురికే జలధారల్లో, నా ఊహల్లో, నా కళల్లో నిన్నే చూడాలని ఆరాటపడ్తున్నాను.

నాలో నిరివెన్నెల సిమల్ని సృష్టించి నాలోని చీకటిని దూరంచేసి, నాలో అవ్యక్తంగా దాగివున్న కల్మషాన్ని కడిగివేసి, పాతరవేసి, నన్ను నీలోకలుపు వేను నీకు వ్రాస్తున్నాను.

వ్రాయనా మరి?

గతం కన్నుమూసి తెరుచుముందు అందరికీ భవిష్యత్తు—

భవిష్యత్తుకు క్షణం వెనుక అందరికీ గతం గతం—

నాకు మాత్రం గతం నీవే—

భవిష్యత్తు నీవే—నా పొత్తు పంపనా అన్నీ నీవే—

అందుకే వ్రాస్తున్నాను. వ్రాయకుండా వుండాలేను కనుక—!

అందుకనే పరుగులెడ్తున్నా చీకటి కుహరాల్లో బాగలేక, లేగలేక నిన్ను కలుసుకుంటాను, నిన్ను నాలో నింపుకుంటాను. నిన్ను నాలో. నీలో నన్ను చూసుకుంటాను. మురిసిపోతాను.నన్ను నేనే మరచిపోతాను.

అందుకనే వ్రాస్తున్నాను గతాన్ని మరువ లేనుకనుక, గతమంటే నా జ్ఞాపకం....నువ్వేనా జ్ఞాపకం. అందుకనే....అందుకనే....

స్వప్నంలో మొన్న కనిపించారు.

చేనిన జాన మరిచావో,చూసిన దారి మరిచావో. కాటుపడి మారుదారిన చేరలేక నాలోనం తపించి పోయావో,—అందుకే నేనా అంత ఆతృత్యం! మొన్న వస్తానని నిన్న వచ్చావు. నిన్న వస్తానని యీ రోజు.

"ప్రభూ!" అంటు చేతులు జోడించాను

వళ్ళాలమకుని వెళ్ళిపోయావు.

నా జ్ఞాపకాల్లో మిగిలిపోయావు.

కల కరిగింది.

జాగరణ మొదలయింది.

నిన్నటి రేపుకోసం రేపటి "నిన్న" కోసం వేచివుంటాను. కలకోసం కాచి వుంటాను.... కలలో కలకోసం ....నీ కోసం....కల కలలో కల కోసం....కలలో నెన్నెలకోసం.... నే వుంటాను .... వేచి వుంటాను.

కుంభవర్షం కురుస్తోంది.

చీకట్లో వర్షం విజృంభిస్తోంది.

వర్షంలో నీ కటి తిరుగెక్కువై పోతుంది.

నాలో వెలిగే చీకటిలో వర్షంలా రావాలని, నా గుండె దడదడల ఏడుగులకు విద్యుల్లతా నీరోడు వుండాలని, నా ప్రతి ఆలోచనలో నీరూపం. నీరోపం నా శ్వాస, మెదలాలని—కొరుకుంటు నాను ఆశపడ్తున్నాను

ఒక పారి నిద్రలోంచి లేను మేలుకుంటే కలలావచ్చి కలకలం చేశావు కలిమితో వచ్చావు. కాపురం మోసుకొచ్చావు.

మళ్ళీ....

కలలో నన్ను త్రోసి, మెలకువలోనే కలలకోసం తపిస్తూ వుండమని శపిస్తూ త్రమించి పోయావు.

నీ త్రమలోని అధిక్యంనే చూడలేను గనుక యీ రోజు మెలకువతో వ్రాస్తున్నాను.

నా భవిష్యత్తు రహదారికి....నా సంతోషపు పునాదికి, నా కలంలో కవిత్వపు అమృతాన్ని చిలికించిన నేరాణికి.

నవమినాడు నీవు జ్ఞాపకాల్లో తిరిగావు. నా లోపలో మిగిలావు

పటిఒడ్డున కూర్చుని పడుస్తుంటే పకల రాలేదు....కల వచ్చినా కలలోని కలలాగా నీవు రాలేదు.

ఏదో అనుభూతి, విశిష్టత, ప్రగాఢత సామరస్యం, బాంధవ్యం, సత్యంకోసం గతంలో పడ్డ అడుగుల ప్రభావపు అంచులపై నిలిచి నీకోసం నా భావాలు యెలుగెత్తి పిలిచాయి,

నీ అన్వేషణలో మృదుభావాల మడుగులో పాదంచేస్తూ గాఢంగా హత్తుకుపోయిన మరువురాని నీరూపం అల్లంత దూరాన వుండనుకొని త్రమసిపోయిన నా యెదలోపల కవిత్వపు తటరాలు నిమ్నగగ్గోల వరుస్తున్నాయి.

పొంగుతుంది నాలో ఆవేశం—

పొర్లుతుంది నాలో ప్రేమ—

చేతులు జాచి, భావాలుసాచి కలనివుంటాం

నీ ఆదర్శంలో నేను పాగిపోయే కాలచక్రంలో దైన్యాన్ని పొంది అవతరించిన ఘడియలు నిన్ను నీలో ఐక్యం చేసుకున్నావు.

సాయంసంధ్యలో అనురాగ దీపికలు వెలిగించి నాలో ఒక ప్రళయస్తను ప్రపాదించి, గిరిశృంగాల మీది పొగమంచును చూపిస్తూ ఆ వాడు నీవేమన్నావో తెలుసా? నాకు సరిగా జ్ఞాపకం లేదు. మరచిపోవాలని మరచి పోయాను.

నాలో యీ విశ్వమే విశ్వసీంతవి ఎన్నో ఆలోచనలు నీ వైపు తిరిగాయి, నాట్య మాడాయి

చెప్పాగా—

"వాగతం నీవు—

నా మతం నీవు—

బాహిరం మఖం—

సర్వస్వం—

ప్రగతిపథం—

అంతానీవే" అని

రాత్రులు నిద్రపోనీయదు నీజ్ఞాపకం నీ జ్ఞాపకమే నా పాలిట నిద్రాపాలాలయ్యాయి ఇలా చీకట్లో ఆలోచనలు దొల్లి వెలుగులో చీకట్లుకమ్మి చీకట్లో —వెలుగులో ఆలోచన మబ్బులు కమ్మి నన్ను తికమక పెడ్తే —యిదికూడా కలేనా?" అనుకుంటాను

నాకు వర్తమానం లేదు

నాకు ప్రస్తుతం లేదు.

నాలో నిత్యం లేదు. నాటి స్థానాల్లో కలలున్నాయి. కలవర పాట్లున్నాయి. కలలో, కలవరపాటులో నీవున్నావు నీ కోసం వేచున్నాను. నా కోసం నీవు.... మనిదరి కోసం అప్పటికీ యీ లోకం లేదు. పరిహద్దులు లేవు.

కెరటం ఒడ్డుకొచ్చి విరుచుకొని పడినప్పుడల్లా నీ ఆగమనాన్ని త్రమపడే వాడిని మబ్బుల్లో నీ రూపం లీలగా గుర్తించి నిట్టూర్పు వదిలేవాడిని మందమారుతంలో నీ గమనాన్ని ఊహించి చికిత్సుడనయ్యే వాడిని.

ప్రస్తుతం సాకెలాగూ శూన్యం,

అందుకనే నాకున్నదల్లా భవిష్యత్తు....నీవు.

ఆహ్వానిస్తున్నాను నిన్ను. వేడుకుంటున్నానునిన్ను. ఆజ్ఞానిస్తున్నాను వేను సంఘాన్ని, సమాజాన్ని వదలి, నిము, దాలు, పర్వతాలు దాటుకుంటూ చేరుగా నా వద్దకు రా. నా భావాల్లో నాలో భాగం పంచుకో. భిన్నత్వం మన కనలే వద్దు....ఏ కత్వంలో నలిగిపోదాం, నశించిపోదాం, జ్ఞాపకాలుగా అందరి హృదయాల్లో నిలిచిపోదాం—

వెన్నెలను తోడు తీసుకుని రా—

వసంతాన్ని వెంట పెట్టుకుని రా....

మయూరాన్ని కదిలించుకుని రా—

కోకిల కంఠంతో కమ్మగా....తీయగా నీ జ్ఞాపకంలోనే వుంటున్నాను.

—నీ—

....

"అజీజ్"

కవిత్వంలా, సత్యంలా పొంగుతూ, పొర్లుతూ వస్తూంది మమకారం.

అందుకనే వ్రాస్తున్నాను....వ్రాయకుండా నిల్వలేను. గనుక.

మధురవసంతంలో, లశాంత తరళత్వాయల్లో, వెన్నెల సాయంగంలో నీ రూపం చిత్రించుకున్నాను. నాలో దాచుకున్నాను. తనివి తీరా, మురిపెముమీర రంగుకుంటెలతో బంగారపు రంగు తిర్చి దిద్దినాను.

పుష్పమాల మహానవల్లో వాయెదల్లో నా కవితల్లో వాగానంలో నిన్ను మలిచినాను. మరువురాని మధురస్మృతులు అల్లినాను, నీ దరహాస చంద్రికలు, నీ మరువురాని తలపులు వేయి స్వరాల వలపు నీతికలను అమరాగామృతాన్ని నా కందజేస్తున్నాయి. ఆనందంలో నా మనసు సంగీత వలయంలా. ఓడ తెరదాటిలా నీ ముంగురుల వయ్యారపు పాట్యంలో ఊగుతుంది. నన్నూపుతున్నాయి.

ప్రణయ జీవుల పారవశ్యంలో నువ్వూ నేను ఒకటి రాజ్యాలు అవతరించి వెలిగిపోయినా నువ్వూ నేను ఒకటిగా వెలిగిపోదాం మిగిలిపోదాం.అందరి తలపులలో నిలిచిపోదాం, వసంతోగమనంలో ప్రతిరూపమై అందరినీ మురిపిద్దాం.... కలలన్నిటినీ కలిచివేద్దాం....

ముచ్చటైన బాలల ప్రపంచం

"పయోనీరియా"

మాస్కోలో కల్లా ఎత్తైన లెనిన్ గుట్టలపైన 185 ఎకరాల మేరకు ఆక్రమించుకున్న ఒక అద్భుతమైన బాల సంఘ కేంద్రం "పయోనీరియా." వలువైపులా పేవరాలు వృక్షాలు. వీటి మధ్య అర్ధంవలె నిగనిగలాడు గ్యాలరీలతో కూడిన విశాలమైన వసతి భవనాలు. ఇదే బాల సంఘ సభ్యుల రాజగృహం. ఈ రాజగృహాన్ని ముఖ్యంగా గాజుతోనూ. ప్లాస్టిక్సు, ఎల్యూమినియంలతోనూ నిర్మించారు. ఎత్తు ఎక్కువలేకపోయినా, మొత్తం నాలుగంతస్థుల మేడ. ఐనా యీ మేడ యిక్కడి బాలసంఘ సభ్యులంతా పండుగ దినాల్లో సమావేశమయ్యే కనాలు నోకు పొడుగునా నిలిచివుంది. సింధూర వర్ణపశకం 55 మీటర్ల ధ్వజస్తంభంపై రెపరెపలాడుతూ వుంటుంది.

జిజ్ఞాసే యీ బాలసంఘ సభ్యులు ప్రధానలక్షణం యువ రోదసీ యాత్రికులు, వృక్షశాస్త్రజులు హోటారిస్టులు చదరంగం ఆటగాళ్ళు. గాయకులు, నృత్యవేత్తలు, అన్ని రంగాలలోనూ లోతంతూంత అనుభవం వున్న వ్యక్తులూ

(మిగతా 6వ పేజీలో)

దెబ్బతిన్న అవయవాన్ని శరీరంనుండి విడదీసి మరమ్మతు చేసే అవకాశం

గెర్డా స్కెఫర్

పశ్చిమ జర్మనీలోని కీల్ విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ థీర్ తన కొలాయిడ్ సిద్ధాంతం ద్వారా వైద్య విజ్ఞానంలో ఒక అపూర్వమైన విశేషాన్ని సాధించాడు. ఈ సిద్ధాంతాన్ననుసరించి దేహంలోని వ్యాధికి గురైన అవయవ భాగాలను వెలికి తీసి, బాగుచేసి మళ్ళీ అమర్చవచ్చు. అంతేకాదు ఆయా అవయవ భాగాలను నిర్మించి, స్పేర్ పార్ట్సుగా వాడవచ్చు. ఈ సూత్రాలమీద జరుగుతున్న పరిశోధనలన్నీ విజయవంతమైతే ఒకనాడు మానవుడినే కాస్తానాలో నిర్మించవచ్చునేమో![1]

గ్రుట్టుడు పల్లు, గాజుకళ్ళు, కనుగ్రుడ్డు అందరికి తెలిసినవే. జీవశాస్త్రం, జీవరసాయనిక శాస్త్రం, వైద్యశాస్త్రం, దినదినాభివృద్ధి చెందుతూ రోజుకో క్రొత్త విశేషం వినవస్తున్న నేడు, మరో విశేషమేమంటే, ఆకమీదట "పల్లు" చెడిపోతే కృతిమమైన పల్లుతో నిమిత్తం లేదు. చెడిపోయిన దాన్ని బయటకు తీసి బాగుచేయించి మళ్ళీ దాన్ని యథాస్థానంలో అమర్చవచ్చు. అలాగే కనుగ్రుడ్డు కూడా. ఈ విశేషాన్ని గూర్చిన పరిశోధనల ప్రయోగాలు జయప్రదమయ్యాయనే చెప్పాలి పశ్చిమ జర్మనీలోని కీల్ విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ హెన్రీథీర్ సృష్టి మర్మాలపై జరుపుతున్న పరిశోధనలో జీవద్రవాన్ని ఘన పదార్థంగా మార్చటంలో కృత కృత్యులయ్యారు. జీవద్రవమంటే ఆయా అవయవ భాగాన్ని రసాయనిక సిద్ధాంతంలో మార్చబడిన ద్రవరూపం. డాక్టర్ థీర్ చేసిన ప్రయోగం ప్రజాకోటిని ఆశ్చర్యచకితుల్ని చేయటమే గాకుండా, వారిలో కుతూహలాన్ని రేపింది.

కీల్ లోని తన ప్రయోగశాలలో డాక్టర్ థీర్. ఒక జంతువు కనుగ్రుడ్డును వెలికి తీసి, దానిని తన రసాయనిక సిద్ధాంతంలో ద్రవంగామార్చారు. ఆ తర్వాత ఆ జీవద్రవాన్ని తను కనుగొన్న మరో సిద్ధాంతంలో, పూర్వపు కనుగ్రుడ్డుగా చేయగల్గారు. దీని వలన ప్రయోజనమేమంటేదృష్టిఅవకపోయినా లేదాదృష్టిపోయినా, కా